రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust  https://prajatheerpudaily.com
APTEL/2001/5268


# ప్రజాతీర్పు


The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక : 6 | హైదరాబాద్ | గురువారం 26 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## 'తప్పుడు కేసులో ఆతిశీని అరెస్ట్ చేయొచ్చు'

3

## ఉత్తర భారతం గజ గజ



3



## మణిపూర్‌లో మళ్లీ కాల్పులు



## దేశంలోనే మెదక్ చర్చికి గుర్తింపు

- మెదక్ చర్చితో గొప్ప అనుబంధం
- పీసీసీ ప్రెసిడెంట్‌గా వచ్చినప్పుడే చెప్పా సీఎం హెూదాలో వస్తానని
- రూ.750 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏడుపాయలలో ప్రత్యేక పూజలు..మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**మెదక్:** వందేండ్ల క్రితం ప్రఖ్యాత మందిరాన్ని నిర్మించడంలో భాగస్వామ్యమైన ప్రజలకు భోజనం పెట్టిన మెదక్ చర్చి దేశంలోనే గొప్పదిగా కీర్తించబడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని అన్నారు. బుధవారం ఆయన మెదక్ జిల్లాలో పర్యటించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ్మ,

- మిగతా 2వ పేజీలో



## ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం..

### అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుని ప్రధాని మోదీ

### "ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం.." అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుని ప్రధాని మోదీ భావోద్వేగం!

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ప్రేమ, వ్యక్తిత్వం లభించడం నా అదృష్టం అంటూ భావోద్వేగానికి లోనయ్యారు ప్రధాని మోదీ. కొత్త అడుగులు వేయడానికి, ప్రయాణం చేయడానికి ఎప్పుడూ భయపడని వ్యక్తిత్వం ఆయన సొంతం అంటూ కొనియాడారు. ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం.. అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుని ప్రధాని మోదీ భావోద్వేగం! డిసెంబర్ 25న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన పద్యాల్లోని బోల్డ్ లైన్లను గుర్తు చేసుకున్నారు. నేనెందుకు బతికాను, మంచి మనసుతోనే చనిపోతాను.. మళ్లీ వస్తామో.. రాము తెలియని ఈ

- మిగతా 2వ పేజీలో



## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్..

### ఎమ్మెల్సీ కవిత ధ్వజం

**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు

- మిగతా 2వ పేజీలో



## జనవరి 9న ఉదయం 5 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

### : టీటీడీ ఈవో

**తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగి పట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు (తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు) కౌంటర్లు

- మిగతా 2వ పేజీలో



## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం

**హైదరాబాద్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల రూపాయలను అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ఈ సంబంధిత చెక్కులను నిర్మాత, టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజుకు ఆయన అందజేశారు. బుధవారం అల్లుఅరవింద్‌తోపాటు నిర్మాతలు దిల్‌రాజు, రవిశంకర్, సుకుమార్ కిమ్స్ ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్‌ని పరామర్శించారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటు న్నాడు. వెంటిలేషన్ తీసేశారు. ఆ బాబు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నా. బాబు కుటుంబానికి అల్లుఅర్జున్ తరఫున కోటి రూపాయలు, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ తరఫున రూ.50 లక్షలు, దర్శకుడు సుకుమార్ తరఫున రూ.50 లక్షల రూపాయలను సాయంగా అందిస్తున్నాం' అని తెలిపారు. 'శ్రీతేజ్ హెల్త్

- మిగతా 2వ పేజీలో



## ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ..

### తాజా రాజకీయ పరిణామాలపై చర్చ..!

**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఏపీ కీలక ప్రాజెక్టులకు నిధుల అంశంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానిని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రం ప్రధాని మోదీతో భేటీ అయిన చంద్రబాబు.. పలు కీలక అంశాలపై చర్చించారు.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పోలవరం ప్రాజెక్టుకి నిధులు, అమరావతికి రైల్వే లైన్, కేంద్ర సంస్థల తరలింపు వంటి అంశాలపై

- మిగతా 2వ పేజీలో

# ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ..

(మొదటి పేజీ తరువాయి)


చర్చించారు. ఏపీ కీలక ప్రాజెక్టులకు నిధుల అంశంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానిని కోరారు. ఏపీ ఆర్థిక పరిస్థితులు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అంశాలను..ప్రధాని మోదీ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు. అమరావతి రాజధానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.15 వేల కోట్ల సాయాన్ని వేగవంతం చేయాలని కోరారు. విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపనకు రావాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరారు.. పోలవరం నిర్మాణానికి సహకారంతో పాటు వరద సెస్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్రమంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. అమరావతి అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పాటు అందించడంతో పాటు..పెండింగ్ నిధులు విడుదల పైన కేంద్ర ఆర్థిక మంత్రితో చంద్రబాబు డిస్కస్ చేశారు. ఇలా రోజంతా కీలకనేతలతో పలు అంశాలపై చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ఢిల్లీ టూర్‌లో భాగంగా బుధవారం ఉదయం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రీయ స్మృతిస్థల్‌కు చేరుకున్నారు.. కేంద్ర పెద్దలు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలతో కలిసి వెళ్లిన చంద్రబాబు.. సదైవ్ అటల్ ఘాట్ దగ్గర దివంగత ప్రధాని వాజ్‌పేయి పుష్పాంజలి ఘటించారు. కాసేపు అక్కడే ఉండి ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



**ఎన్డీఏ నేతల కీలక సమావేశం..**

మధ్యాహ్నం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన నేతలు, రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని..దీనిపై ఎన్డీఏ పక్షాలు ఎదురుదాడి చేయాలని బీజేపీ కోరుతోంది. దీనిపై వ్యూహాన్ని రచించేందుకు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే జమిలి ఎన్నికల బిల్లు, ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన నూతన సంస్కరణలపై కూడా చర్చించినట్లు సమాచారం. జనవరి 8వ తేదీన జమిలి ఎన్నికలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తొలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఎన్డీఏ మిత్రపక్షాలు డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. ఎన్డీఏ సమావేశం అనంతరం కేంద్ర ఉక్కుమంత్రి హెచ్.డి. కుమారస్వామితో భేటీ అయ్యారు చంద్రబాబు.. ఈ భేటీలో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరించకుండా..ఏం చెయ్యాలి? సెయిల్‌లో విలీనం చెయ్యాలా, ఇంకేదైనా మార్గం ఉందా అనే అంశంపై చర్చించినట్లు సమాచారం. కుమారస్వామితో భేటీ అనంతరం.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవితో భేటీ అయ్యారు. పెండింగ్ ప్రాజెక్టుల పైన చర్చించారు. అలాగే ఇటీవల ఏపీ రాజధాని కోసం మంజూరైన రైలు మార్గం పనులను వీలైనంత తొందరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిని చంద్రబాబు కోరారు.

## గోవాలో మునిగిన పర్యాటకుల బోటు.. ఒకరు మృతి



గోవాలో పర్యాటకుల బోటు ప్రమాదానికి గురైంది. నార్త్ గోవాలోని కంలంగుటే బీచ్ సమీపంలో జరిగిన ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. మరో 20 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వీరందరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇద్దరు మినహా అందరూ లైఫ్ జాకెట్లు ధరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ప్రాణ నష్టం పెద్దగా జరగలేదని చెప్పారు. ఈ ప్రమాదం బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి వయసు 54 ఏండ్లు ఉంటుందని తెలిపారు. ప్రాణాలతో బయటపడిన వారిలో ఇద్దరు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. వీరిలో 13 మంది ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. వీరంతా మహారాష్ట్రలోని ఖేద్ ప్రాంతానికి చెందినవారని చెప్పారు. తీరానికి 60 మీటర్ల దూరంలో బోటు మునిగిందని పేర్కొన్నారు.

# దేశంలోనే మెదక్ చర్చికి గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను సమర్పించి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన అక్కడే శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మెదక్ చర్చి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ చర్చి పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వందేండ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చి దేశంలోనే గొప్ప దేవాలయంగా పరిఢవిల్లుతోందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. చర్చి ఖ్యాతిని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మెదక్ చర్చితో తనకు గొప్ప అనుబంధముందన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ అయ్యాక ఇక్కడికి వచ్చానని%ొ% ఏడాదయ్యాక సీఎం హోదాలో తిరిగి చర్చికి వస్తానని అప్పుడే భక్తులకు మాట ఇచ్చానని గుర్తు చేశారు. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రభువు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. పేదల ప్రభుత్వం ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళిత, గిరిజన క్రిస్టియన్లకు అత్యధికంగా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. హెల్త్, ఎడ్యుకేషన్ రంగాల్లో క్రిస్టియన్ మిషనరీలు చేస్తున్న సేవల మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల కోసం సంక్షేమ పథకాల్ని అమలు చేస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 బోనస్, రూ.21 వేల కోట్ల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అండగా ఉంటూ అభివృద్ధికి పాటు పడతారని భరోసా ఇచ్చారు.

**రూ.750 కోట్లతో అభివృద్ధి పనులు**

ఏడుపాయల దర్శనం సందర్భంగా రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. మెదక్ ఇందిరా శక్తి భవన నిర్మాణానికి రూ.5 కోట్లు, ఏడుపాయలలో బీటీ రోడ్లు, డివైడర్లు, హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు రూ.35 కోట్లు, గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.45.32 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7.44 కోట్లు, శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న మెదక్ చర్చి అభివృద్ధికి రూ.29.18 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రూ.203 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.100 కోట్ల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీలు రఘు నందన్‌రావు, సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్‌రావు, సంజీవరెడ్డి, మదన్‌మోహన్ రావు, మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ చర్చిలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న సందర్భంగా చర్చి గేట్లను మూసేసి తాళాలేశారు. రద్దీ ఎక్కువైతే బందోబస్తుకు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు భక్తులు చర్చిలోపలికి వెళ్లకుండా నియంత్రించారు. దీంతో కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండగతో పాటు వందేండ్లు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా మెదక్ చర్చిని సందర్శించేందుకు భక్తులు అధికంగా వచ్చారు. సీఎం వచ్చిన సమయంలో గేట్లు మూసి నియంత్రించడంతో బయటే ఉండిపోయిన వాళ్లు పోలీసులపై మండిపడ్డారు.

# ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణానికి ఎందుకు భయపడాలి? అటల్ జీ ఈ మాటలు ఎంత ధైర్యంగా, ఎంత బలం ఉన్నాయి? అటల్ జీ మార్చ్‌కు భయపడలేదు. అలాంటి వ్యక్తిత్వం గల ఆయన ఎవరికీ భయపడలేదు. ఆయన ఎప్పుడు చెప్పేవారు, జీవితం ఈరోజు ఇక్కడితో ఆగిపోదు.. సంచార శిబిరంలాంటిది. రేపు ఎక్కడికి పోతుందో, రేపటి ఉదయం ఎవరికి తెలుసు? ఈరోజు ఆయన మనమధ్య ఉండి ఉంటే తన పుట్టిన రోజున కొత్త ఉషస్సును చూసేవాడిని అంటూ ప్రధాని మోదీ భావోద్వేగంగా రాసుకున్నాడు. అతను నన్ను పిలిచి అంక్వార్‌లో కూర్చోబెట్టిన ఆ రోజు నేను మర్చిపోలేను. ఆ తర్వాత వీపుపై బలంగా కొట్టారు. మోదీపై వాజ్‌పేయికి ఉన్న ప్రేమను గుర్తు చేసుకుంటూ, ఆ ఆప్యాయత.. ఆ ప్రేమ%ొ% తన జీవితంలో గొప్ప అదృష్టమని ప్రధాని మోదీ రాశారు. రాజకీయ అస్థిరత సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. 21వ శతాబ్దపు భారతదేశాన్ని శతాబ్దంగా మార్చడానికి తన %చీణూ% ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి కొత్త దిశను, కొత్త ఊపును ఇచ్చాయని అన్నారు. 1998లో ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు స్వీకరించినప్పుడు దేశమంతా రాజకీయ అస్థిరత చుట్టుముట్టింది. 9 ఏళ్లలో దేశం నాలుగు సార్లు లోక్‌సభ ఎన్నికలను చవిచూసింది.



ఈ ప్రభుత్వం కూడా తమ అంచనాలను నెరవేర్చలేదోనని ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు. అటువంటి సమయంలో, అటల్ బిహారీ వాజ్‌పేయి, సాధారణ కుటుంబం నుండి వచ్చిన, దేశానికి స్థిరత్వం, సుపరిపాలన నమూనాను అందించారు. భారతదేశానికి కొత్త అభివృద్ధి హామీ ఇచ్చారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగంలో భారత్ పుంజుకుంది. వాజ్‌పేయి అటువంటి నాయకుడని, ఆయన ప్రభావం నేటికీ స్థిరంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఆయన భావి భారత దార్శనికుడు. ఐటి, టెలికమ్యూనికేషన్ మరియు టెలికమ్యూనికేషన్ ప్రపంచంలో ఆయన ప్రభుత్వం దేశాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లింది. ఆయన హయాంలో సాంకేతికతను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చే పనిని ఎన్డీయే ప్రారంభించింది. భారతదేశంలోని మారుమూల ప్రాంతాలను పెద్ద నగరాలతో అనుసంధానించడానికి విజయవంతమైన ప్రయత్నాలు జరిగాయి. వాజ్‌పేయి హయాంలో ప్రారంభించి దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానం చేసిన బంగారు చతుర్భుజి పథకం ఇప్పటికీ ప్రజల జ్ఞాపకాల్లో చెరగనిదని ప్రధాని మోదీ అన్నారు. స్థానిక కనెక్టివిటీని పెంచడానికి, %చీణూ% సంకీర్ణ ప్రభుత్వం కూడా ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను ప్రారంభించింది. ఢిల్లీ మెట్రో ఆయన హయాంలో ప్రారంభమైంది. మన ప్రభుత్వం నేడు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా విస్తరిస్తోంది. అటువంటి ప్రయత్నాల ద్వారా, వాజ్‌పేయి ఆర్థిక పురోగతికి కొత్త బలాన్ని అందించడమే కాకుండా, సుదూర ప్రాంతాలను ఒకదానితో ఒకటి అనుసంధానించడం ద్వారా భారతదేశ ఐక్యతను కూడా బలోపేతం చేశారని మోదీ కొనియాడారు.



## మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఎమ్మెల్సీ కవిత ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## జనవరి 9న ఉదయం 5 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)

కండిషన్ బాగుందని డాక్టర్లు చెబుతున్నారు. బాబు కుటుంబానికి అల్లుఅరవింద్, 'పుష్ప2ః నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ రూ.2 కోట్ల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలందరం నేడు(గురువారం) సీఎంని కలవబోతున్నాం. ఎఫ్‌డీసీ చైర్మన్‌గా అటు ప్రభుత్వానికి, ఇటు పరిశ్రమకు వారధిగా అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను' అని దిల్‌రాజు చెప్పారు.



## నితీష్, నవీన్‌లకు భారతరత్న ఇవ్వాలి: కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు

బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌లకు భారతరత్న ఇవ్వాలని మోదీ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం బెగుసరాయ్‌లో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ.. బిహార్ రాష్ట్రాభివృద్ధి కోసం నితీష్ పని చేస్తున్నారన్నారు. అలాగే నవీన్ పట్నాయక్ సైతం ఎన్నో ఏళ్లుగా ఒడిశా అభివృద్ధి కోసం పాటు పడ్డారని పేర్కొన్నారు. అలాంటి వీరిద్దరిని భారతరత్న వంటి పురస్కారాలతో గౌరవించాలని తెలిపారు. రానున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతోందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో చాలా ఏళ్ల నుంచి నితీష్ పాలన కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 30 ఏళ్లు నిండిన నేటి యువకులకు లాలూ జీ జంగిల్ రాజ్ చూడలేదని చెప్పారు. ఇక కేంద్ర మంత్రి, జేడీ యూ నేత రాజీవ్ రంజన్ సింగ్ సైతం మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నితీష్ కుమార్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి రానున్న అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తుందని స్పష్టం చేశారు.

## పార్లమెంటు ఎదుట యూపీవాసి ఆత్మాహుతి యత్నం

న్యూఢిల్లీలోని కొత్త పార్లమెంటు ఎదుట ఓ వ్యక్తి బుధవారం ఆత్మాహుతి యత్నం చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఉత్తర ప్రదేశ్‌లోని బాగ్‌పట్‌కు చెందిన జితేంద్ర పార్లమెంటు ఎదుట ఉన్న పార్క్‌లో పెట్రోల్ వంటి పదార్థాన్ని ఒంటిపై పోసుకుని ఆత్మాహుతి యత్నం చేశారు. మంటల్లో కాలుతూనే పార్లమెంటు మెయిన్ గేట్ వైపు వెళ్లాడు. 90 శాతం కాలిన గాయాలతో ఉన్న ఆయనను ఓ దవాఖానలో చేర్పించారు. ఆయన వద్ద ఓ డైరీ, రెండు పేజీల సూసైడ్ నోట్ దొరికింది. ఒకరితో వ్యక్తిగత శత్రుత్వం కారణంగానే అతడు ఈ చర్యకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నది.

# ఉత్తర భారతం గజ గజ

## ఢిల్లీలో రైళ్లు, విమానాలు ఆలస్యం
## హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులకు ఇక్కట్లు

తీవ్రమైన చలి దానికి తోడు చల్లని గాలులు ఉత్తర భారతాన్ని గజ గజ వణికిస్తున్నాయి. జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలో బుధవారం ఉష్ణోగ్రతలు సున్నా కన్నా దిగువకు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ముకశ్మీర్, హిమాచల్‌లను మంచు దుప్పటి కప్పేసింది. ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల ప్రజలు చలి తీవ్రత వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ఢిల్లీకి వెళ్లే 20కి పైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని, దట్టంగా కురుస్తున్న మంచు వల్ల విమాన సర్వీసులు ప్రభావితమైనట్టు అధికారులు బుధవారం ప్రకటించారు. రోడ్ల మీద దట్టమైన పొగ మంచు ఆవరించి ఉండటంతో..వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం వల్ల ఎత్తయిన ప్రాంతాలన్నీ మంచుతో నిండిపోయాయి. పలు జిల్లా ల్లో రహదారులను మూసేశారు. దీంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల వాహనాలు జారటం వల్ల జరిగిన ప్రమాదాల్లో గత 24 గంటల్లో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు.






## పబ్లిక్ నోటీసులు తప్పుడువి.. ఇదంతా బీజేపీ కుట్ర : ఢిల్లీ సీఎం అతిషి

ఇవాళ పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. 'ఇవాళ వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.



## కజికిస్థాన్ విమాన ప్రమాదంలో 42 మంది దుర్మరణం..!

కజకిస్థాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 42 మంది మరణించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. మొత్తం 25 మందిని ప్రాణాలతో బయటికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వారిలో 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారని చెప్పారు. ప్రమాదానికి గురైన సమయంలో విమానంలో 62 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది సహా 67 మంది ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. కజకిస్థాన్‌లోని అక్టౌ నగరలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీ కి వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలో దట్టమైన పొగమంచు కారణంగా విమానాన్ని 1800 కిలోమీటర్ల దూరంలోగల కజకిస్థాన్లోని అక్టౌ విమానాశ్రయానికి మళ్లించారు. ఆక్టౌ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారు. అందుకోసం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అనుమతి కోరారు. ఇంతలో విమానం అక్టౌ విమానాశ్రయం పైకి వచ్చి చక్కెర్లు కొడుతూ కుప్పకూలింది. కూలడానికి ముందు విమానం పలుమార్లు కిందకు వచ్చి, పైకి వెళ్లడాన్ని చూస్తుంటే అందులో ఆఖరి నిమిషాల్లో ఏదో సాంకేతిక లోపం తలెత్తినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరగగానే కజకిస్థాన్‌కు చెందిన రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. విమానం నుంచి 25 మంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీశారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. మరో 42 మంది మృతదేహాలను వెలికితీశారు.



## లోయలో పడిన బస్సు.. ముగ్గురు మృతి

ఉత్తరాఖండ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నైనిటల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బస్సు 27 మంది ప్రయాణికులతో అల్మోరా నుంచి హల్ద్వానీకి వెళ్తోంది. భీమ్‌తల్ నగర సమీపంలోని రాగానే బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి 1,500 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 24 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 15 అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకొన్నాయి. క్షతగాత్రులను రోప్‌ల సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.

## కేరళ ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తులు డార్క్ వెబ్‌లో!

మధ్యాహ్నా డైలీ మలయాళ పత్రిక విలేకరైన అశోకన్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడానికి కేరళ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ బుధవారం ఐక్యంగా ఖండించారు. అశోకన్‌కు వారంతా బాసటగా నిలిచారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలకు సంబంధించి 65 లక్షల దరఖాస్తుల డాటాను హ్యాకర్లు డార్క్ వెబ్‌లో ఉంచినట్టు అశోకన్ వార్తను బయటపెట్టారు. దీంతో ఈ సమాచారం ఎలా తెలిసిందో వెల్లడించాలంటూ అశోకన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు పోలీసులు యత్నించడం సంచలనంగా మారింది.

## వాజ్‌పేయీ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం విడుదల




దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ 100వ జయంతి నేడు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. వాజ్‌పేయీ వందవ జయంతి సందర్భంగా రూ.100 స్మారక నాణేన్ని రిలీజ్ చేశారు. అంతేకాకుండా స్టాంప్‌ను కూడా మోదీ విడుదల చేశారు. మరోవైపు వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని సదైవ్ అటల్ స్మారకం వద్ద నేతలు పుష్పగుచ్చాలు ఉంచి నివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓం బిర్లా , ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, హెచ్‌డీ కుమార స్వామి ఇతర కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఏపీ సీఎం చంద్రబాబు సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ , బీజేపీ నేతలు వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## రేపిస్టులు, హంతకులను క్షమించేది లేదు.. వారికి మరణ శిక్షే : డొనాల్డ్ ట్రంప్



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరికొన్ని రోజుల్లో అధ్యక్ష బాధ్యతల నుంచి వైదొలగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకున్న అధికారాలతో వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న అనేక మందికి క్షమాభిక్ష ప్రసాదిస్తున్నారు. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ఫెడరల్ మరణశిక్షను ఎదుర్కొంటున్న 40 మంది ఖైదీల్లో 37 మందికి శిక్ష తగ్గించిన విషయం తెలిసిందే. అయితే, బైడెన్ చర్యను కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. ఫెడరల్ ఖైదీల విషయంలో కఠినంగా ఉండాలని స్పష్టం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక అలాంటి వారిని క్షమించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక రేపిస్టులు, హంతకులకు మరణ శిక్ష అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంపై న్యాయ శాఖను ఆదేశిస్తానని తెలిపారు. దేశంలో మళ్లీ శాంతి భద్రతలను పునరుద్ధరిస్తానని వెల్లడించారు. మరణశిక్షలకు సంబంధించి అమెరికాలో ఆయా రాష్ట్రాల్లో వేర్వేరు నిబంధనలు ఉన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లో 23 రాష్ట్రాలు మరణశిక్షను రద్దు చేశాయి. మరో ఆరు రాష్ట్రాలు తాత్కాలికంగా నిలిపివేశాయి. మిగతా రాష్ట్రాల్లో మరణశిక్ష అమలవుతోంది. అయితే, తోటి ఖైదీలను హతమార్చిన వారికి, బ్యాంకు దోపిడీల సమయంలో హత్యలు చేసిన వారికి మరణ శిక్ష విధిస్తున్నాయి. 1988 నుంచి ఇప్పటి వరకు 79 మందికి న్యాయస్థానాలు మరణశిక్ష విధించగా.. కేవలం 16 మందికి మాత్రమే శిక్ష అమలు చేశారు. అందులోనూ ట్రంప్ తొలిసారి ప్రెసిడెంట్ అయ్యాక ఆరు నెలలలోనే 13 మందికి మరణ శిక్ష అమలు చేశారు. ప్రస్తుతం మరణ శిక్ష పడిన ఖైదీల సంఖ్య 40 ఉండగా.. వీరిలో 37 మందికి తాజాగా బైడెన్ క్షమాభిక్ష ప్రసాదించారు.

## మణిపూర్‌లో మళ్లీ కాల్పులు



క్రిస్మస్ వేళ మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. కంగ్‌పోక్పీ జిల్లాలోని సినమ్‌కోమ్ గ్రామంలో ఉదయం 6:30 గంటల సమయంలో దుండగులు కాల్పులు జరిపారు. కొండ ప్రాంతంలో విలేజ్ వాలంటీర్స్ పేరుతో కొందరు బాంబు దాడులకు పాల్పడుతూ కాల్పులు జరిపారని స్థానికులు తెలిపారు. దీంతో హుటాహుటిన భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. మరోవైపు చురాచంద్‌పూర్ జిల్లా లెయిసంగ్ గ్రామంలోని బ్రిడ్జి కింద దుండగులు అమర్చిన 3.6 కేజీల పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## నిర్వహణా లోపానికి మహా కుంభ్ నమూనా!

### యూపీ ప్రభుత్వంపై అఖిలేశ్ యాదవ్



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో త్వరలో జరగనున్న మహా కుంభమేళాకు జరుగుతున్న ఏర్పాట్ల తీరుపై సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిర్వహణ లోపానికి రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం మాడల్‌గా మారిందని విమర్శించారు. ఈ మెగా కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న భద్రతా ఏర్పాట్లపైనా ఆయన పెదవి విరిచారు. అత్యంత కీలకమైన పోలీసు వ్యవస్థ కూడా నిర్వహణ లోపానికి బలయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా భద్రత, రద్దీ నియంత్రణను పర్యవేక్షించేందుకు వాచ్ టవర్లు, జల్ పోలీస్ స్టేషన్లు కూడా నిర్మించలేదని, సీసీటీవీలను అమర్చలేదని మండిపడ్డారు. డబ్బు సంపాదన యావలో బీజేపీ నేతలు బిజీగా ఉన్నారని, వారికి కుంభమేళా నిర్వహించడం చేతకాకపోతే ప్రభుత్వానికి సాయం చేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని అఖిలేశ్ పేర్కొన్నారు. వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## 'తప్పుడు కేసులో ఆతిశీని అరెస్ట్ చేయొచ్చు'

బీజేపీ ప్రోద్బలంతో కేంద్ర దర్యాప్తు సంస్థలు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీని తప్పుడు కేసులోఅరెస్టు చేయవచ్చని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం అనుమానం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులో అతిశీని అరెస్టు చేయాలని దర్యాప్తు సంస్థలను బీజేపీ ఆదేశించినట్టు తమకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందిందని విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రచారం చేయకుండా ఆప్‌ను పక్కదారి పట్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిక నేపథ్యంలో కేజ్రీవాల్ పోటీ చేస్తున్న నియోజకవర్గంలో మహిళలకు రూ.1100 చొప్పున బీజేపీ నగదును పంపిణీ చేస్తోందని ఢిల్లీ సీఎం, ఆప్ సీనియర్ నేత ఆతిశీ బుధవారం ఆరోపించారు.

### ఆప్‌తో పొత్తు పొరపాటే: కాంగ్రెస్

ఆప్, దాని జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌పై కాంగ్రెస్ బుధవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్‌తో పొత్తు పెట్టుకోవడం తాము చేసిన పొరపాటని ఆ పార్టీ నాయకుడు అజయ్ మాకెన్ తెలిపారు. ఆ తప్పును సరిదిద్దుకోవాల్సి ఉందన్నారు.



# సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాలలో ఉన్న కల్లు దుకాణాలు డిపోలపై దాడులు

## యాంటీ నార్కటిక్స్ బ్యూరో అధికారులు సిబ్బందిలి

## స్వాధీనం చేసుకున్న వస్తువులు

## 13 గ్రాముల అల్ప్రాజోలమ్

## 1118 కల్తీకల్లు సీసాలు 800 లీటర్ల కల్లు

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాలలో కళ్ళు డిపోలలో కళ్ళు దుకాణంలో కొంతమంది యజమానులు మరియు కల్లు విక్రయించేవారు ప్రభుత్వం నిషేధించిన అల్ప్రాజోలమ్ ను కల్లులో కలిపి వినియోగదారులకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నమ్మదగిన సమాచారంపై %ు+చీూదీ% ఉన్నతాధికారుల ఆదేశానుసారం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీజీ నాబ్) డీఎస్పీలు ఉపేందర్, పుష్పం కుమార్, సోమనాథం, సిద్దిపేట ఏసీపీ మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాలలో ఏకకాలంలో కల్లు డిపోలలో, కల్లు దుకాణాలలో దాడులు నిర్వహించారు 1.భారత్ నగర్ లో ఉన్న కల్లు డిపో, 2 ఇందిరమ్మ కాలనీలో ఉన్న కల్లు దుకాణం, 3 పటేల్ పురం లో ఉన్న కల్లు షాపు నెంబర్-2, 4 రంగదాంపల్లి కల్లు దుకాణంలో దాడులు నిర్వహించారు.

**అదుపులోకి తీసుకున్న నిందితుల వివారాలలో**

1 పల్లె రాములు తండ్రి బాలమల్లు, వయస్సు 52 సంవత్సరములు, కులం గౌడ్,
నివాసం భారత్ నగర్, సిద్దిపేట.

2 అంబటి రాజు తండ్రి భూమయ్య, వయస్సు 55 సంవత్సరాలు, నివాసం ఇందిరమ్మ కాలనీ సిద్దిపేట.

3 పల్లె అంజయ్య గౌడ్ తండ్రి నర్సాగౌడ్, వయస్సు 55 సంవత్సరాలు, పటేల్ పుర సిద్దిపేట.

4 బోడిగే శ్రీనివాస్ గౌడ్ తండ్రి యాదగిరి, వయస్సు 51 సంవత్సరాలు, నివాసం రంగదాంపల్లి సిద్దిపేట పట్టణం.



**పరారీలో ఉన్న నిందితుల వివరాలు**

1 గాదగోని ప్రకాష్ గౌడ్
2 గాదగోని శ్రీనివాస్ గౌడ్
3 పల్లె అనిల్
4 ముంద్రాయి రాజు
5 గడ్డమీది రాజా గౌడ్

సిద్దిపేట వన్ టౌన్ టూ టౌన్ 3 టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు

యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు మాట్లాడుతూ అల్ప్రాజోలమ్ ప్రభుత్వం నిషేధించడం జరిగింది. ప్రభుత్వం నిషేధించిన వస్తువును కొంతమంది కల్లు వ్యాపారస్తులు డబ్బు సంపాదన గురించి కల్లులో అల్ప్రాజోలమ్ కలుపుచూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఎవరైనా కల్లు దుకాణాలలో అల్ప్రాజోలమ్ కలిపిన మరియు కలిగి ఉన్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వారి వివరాలను సెల్ నెంబర్ 8712671111 లేదా ఆంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేసి తెలుపాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.





## సరస్వతి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 25)**

సొన్ మండలం ఎస్ ఆర్ ఎస్ పి సరస్వతి కెనాల్ ద్వారా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సరస్వతి కెనాల్ ఆయకట్టు రైతుల పంటల సాగు కోసం నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం నిర్మల్ పట్టణం లోని వెంకటాపూర్ నుండి నిస్సి చర్చ్ వరకు రూ. 1 కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా టికెట్ల ధరలు వెంటనే తగ్గించాలి

### సిపిఐ నేత ఆదరి శ్రీనివాస్

**భీమదేవరపల్లి, డిసెంబర్ 25( ప్రజా తీర్పు విలేఖరి)**



సామాన్యునికి వినోదాన్ని అందించే ఒకే సాధనం సినిమా అది గతం ప్రస్తుతం కుటుంబ సమేతంగా చూడాలనుకుంటే అది ధనవంతులకే సాధ్యమే పరిస్థితులు వచ్చాయని భీమదేవరపల్లి మండల సిపిఐ కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వందల కోట్లు సినిమా నటులు దర్శకులు తీసుకుంటూ గుండాలు, స్మగ్లర్లను హీరోలుగా చూపెడుతూ సినిమాలు తీసి ఆ డబ్బులు అన్ని నిరుపేదల నుండి బాహాటంగా దోచుకుంటున్నారని ఆదరి శ్రీనివాస్ ఆరోపించారు దీనికి తోడు సినిమా హీరోలు తాము దేవుళ్ళ మనే భ్రమ పడుతున్నారని ఇకపై సినిమాలు విడుదలైన మొదటి రోజు నుండే 100 రూపాయల కంటే ఎక్కువ టిక్కెట్లు విక్రయిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆదరి శ్రీనివాస్ స్పష్టం చేశారు



## తరోడా లో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 25)**

నిర్మల్ జిల్లా ముధోల్ మండలం తరోడ గ్రామం లో బుధవారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేశారు . హెూం మంత్రి అమిత్ షా ఇటీవల భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప మహానీయుడు అంబేద్కర్ అని ఆయనను మించిన దేవుడు లేడని అమిత్ షా ని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని వెంటనే దేశ ప్రజలకు అంబేద్కర్ సాక్షిగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 25)**

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భైంసా పట్టణంలోని సిద్ధార్థ నగర్ కు చెందిన దగ్దే ఆముల్ (25) పట్టణంలోని కాలనీ నుంచి పని నిమిత్తం బస్టాండ్ వైపు బైక్ పై వెళ్తుండగా హెూండా షోరూం వద్ద అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన జరిగిన సమయంలో అక్కడికి సమీపంలోనే ఉన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను స్థానికుల్ని అడిగి తెలుసుకున్నారు. వాహనదారుల భద్రతకు సంబంధించి విఠల్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై భైంసా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## రాజకీయాలకు వన్నెతెచ్చిన వాజ్ పాయ్

**పోలాడి రామారావు.**

**కరీంనగర్, డిసెంబర్, 25**



రాజకీయాలలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక నాయకుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ అని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. బుధవారం ఇక్కడ ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన భారత రత్న వాజ్ పాయ్ శతజయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పార్లమెంటులో ఒక్క ఓటు తేడాతో ప్రధాని పదవి వదులుకొని నైతిక విలువలకు మించింది లేదని ఆయన నిరూపించారని చెప్పారు. రాజనీతికి నిలువు టద్దం, రాజీ ఎరుగని దేశభక్తుడు, నిజాయితీ, నిబద్ధతో అజాత శత్రువుగా, స్టేట్స్ మెన్ గా, పార్టీలకతీతంగా కమ్యూనిస్టులతో సహా వాజపేయి ని ఆదర్శ రాజకీయ నాయకుడిగా కొనియాడే వారని, భారత జాతి గర్వించదగ్గ మహా నేత రాజకీయ భీష్మ పితామహుడు, అటల్ బిహారీ వాజపేయి అని, ప్రతిపక్ష నేతగా, ప్రధానిగా, అత్యున్నత విలువలను ఆయన రాజకీయాలలో పాదుకొల్పారని రామారావు చెప్పారు. పది సార్లు లోక్ సభ సభ్యునిగా, రెండు సార్లు రాజ్య సభ సభ్యునిగా ఉన్న వాజపేయి నేడు ఒక రాజకీయ విశ్వవిద్యాలయం అని, రహదారుల అనుసంధానం వల్లనే గ్రామీణ అభివృద్ధి సాధ్యమని భావించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పేరుతో ప్రతి ఊరుకు రోడ్లు వేసిన ఘనతఆయనకే దక్కుతుం దన్నారు. వాజపేయి దూర దృష్టి వల్లే నేడు మనం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ, అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లగలుగుతున్నామని కొనియాడారు. టెలికాం, టీవీ, ఇంటర్నెట్,విద్యుత్, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు, పోర్టులు, నేషనల్ హైవేస్, వ్యవసాయ, ఐటీ పారిశ్రామిక , విద్య,వైద్య రంగాల్లో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి ఆయన వేసిన బాటలే కారణం అన్నారు. శత్రుదేశాలను సైతం మిత్ర దేశాలుగా మలుచుకున్న వాజ్ పాయ్ ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని అదే మనం వాజపేయికి ఇచ్చిన ఘన నివాళి అని, నేటి యువతరం ఆయన నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని పోలాడి రామారావు అన్నారు.

## యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భగవాన్ యాదవ్

**ఎండపల్లి, డిసెంబర్ 25( ప్రజా తీర్పు ప్రతినిధి )**

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా యాదవుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తన సేవలను గుర్తించి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ కు, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ యాదవ్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి, ముఖేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశాడు. కాగా భగవాన్ యాదవ్ నియామకం పట్ల అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వెల్గటూర్ మండల నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, మాచర్ల



రాజేందర్ యాదవ్, నక్క లక్ష్మణ్ యాదవ్, గెల్లు చంద్రశేఖర్ యాదవ్, రాపాక మహేందర్ యాదవ్, మ్యాకల సంతోష్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## హ్యాపీ బర్త్ డే రాజేందర్ అన్న..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు అందుకున్న వెలిచాల రాజేందర్ రావు..

### ప్రజాసేవలో నిమగ్నమయ్యేందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష

**( తాండ్ర శరత్ రావు - కరీంనగర్ )**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు తన జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ రావుకు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి పూల కుండిని అందజేశారు. రాజేందర్ రావు నిత్యం ప్రజా సేవలో నిమగ్న మవుతూ కరీంనగర్ అభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాజేందర్ రావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజలకు మరింత అత్యుత్తమైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి రాజేందర్ రావు ముఖ్యమంత్రితో మాట్లాడారు. కరీంనగర్ పర్యటనకు రావాలని మరోసారి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో కరీంనగర్ కు వస్తానని పేర్కొన్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు.



# మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం ఉంది

ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి.

క్రిస్టమస్ వేడుకలు, మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.

మెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.:-



**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించుకోవడం సంతోషం గా ఉందన్నారు.ప్రజలందరికి భక్తులందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది అన్నారు.అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు.ఈ చర్చికి తనకు గొప్ప అనుబంధం ఉంది అనిపీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఏసుక్రీస్తు ఆశీస్సులు తీసుకున్నానని అప్పుడు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను వచ్చే ఏడు ముఖ్యమంత్రి హోదాలో చర్చికి రానున్నట్లు ఆరోజే తెలిపిన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారంశతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయిం పులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు.పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు.ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు తెలిపారు.ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చింది అన్నారు.ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టినట్లు తెలిపారు.మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అన్నారు. అందులో భాగంగా 2918.50 లక్షలతో మెదక్ చర్చి లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్మ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,ఎల్లారెడ్డిఏం ఎల్ ఏ మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, శాసనసభ్యులు మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



## శాంతి దూత కృప ప్రజలందరిపై ఉండాలి

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**ఎండపల్లి/ వెల్గటూర్, డిసెంబర్ 25 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని వెల్గటూర్ మండలం మొక్కట్ రావుపేట లోని సియోన్ గాస్పల్ మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనీ,చిన్నారులతో కలిసి, కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర,సోదీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆ ప్రభువు, శాంతి దూత, కరుణామయుడి యొక్క కృప తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద అదేవిధంగా ముఖ్యమంత్రి గారి మీద ఉండే విధంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ, సోమిశెట్టి రమేష్, మెరుగు నరేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్, గాజుల విజయ్, మ్యాకల సంతోష్ యాదవ్,బందెల ఉదయ్, మెరుగు మురళి, మన్నె జితేందర్ లతో పాటు చర్చి పాస్టర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేశ సమగ్రత కోసం రాజీ లేని పోరాటం చేసిన మాజీ ప్రధాని వాజ్ పేయి

**భీమదేవరపల్లి,డిసెంబర్ 25( ప్రజా తీర్పు విలేఖరి )**

తన జీవితకాలం దేశ సమగ్రత కోసం పోరాడిన అటల్ బిహారీ వాజ్పేయని భీమదేవరపల్లి మండల బిజెపి అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్పేయి శత జయంతిని పురస్కరించుకొని బుధవారం నాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బిజెపి నాయకులు జయంతి ఉత్సవాలు జరిపారు ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ మిత వాదిగా పేరున్న వాజ్పేయి గారు దేశ సార్వభౌమత్యాన్ని కాపాడడంలో ఎన్నడూ రాజీ పడలేదని అందుకోసం ప్రధానమంత్రి పదవిని తృణపాయంగా వదులుకున్న సంఘటనలు చరిత్రలో ఉన్నాయని ఆయన ధీరత్వ ప్రతిభ భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు ఆయనకు భారతరత్న పురస్కారం భారత ప్రజలు తమ కందినట్టుగా భావిస్తున్నారని పృథ్వీరాజ్ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంగల కొమురయ్య, జిల్లా నాయకులు ఊస కోయల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, అయిత సాయి, దీపక్, బైరి సదానందం, అలుగు భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



## కల్వరి టెంపుల్ లోఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

మియాపూర్ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో క్రైస్తవ సోదర సోదరమణులు వేలాది భక్తులు ఉదయం నుండి ప్రార్థనలతో చర్చ్ వద్ద కి పోటెత్తారు. ప్రతీ సంవత్సరము లాగే ఈ సంవత్సరము కూడా ఆ యేసు క్రీస్తును ఆశీర్వాదం అందరిపై ఉండాలని అందరు బాగుండాలని భక్తులు ప్రార్ధనలు చేశారు. ప్రతీ ఒక్కరూ మానవత్వ విలువలు కలిగి క్షమా, దయ, ఇతరుల కి సహాయం చేసే గుణం ఉండాలని, లోక రక్షకుడు ఐన యేసు ప్రభువు జన్మ దినాన్ని పురస్కరించుకుని దైవ జనులు సతీష్ కుమార్ వారి ప్రార్ధన సందేశాలతో భక్తులను ఆకట్టుకున్నారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు అని తెలిపారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడం కల్వరి టెంపుల్ సేవకులతో పాటు గా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ను కంట్రోల్ చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూశారు.

## చేనేత ఐక్యవేదిక జిల్లా సలహాదారులుగా గోనె మార్కండేయులు

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

తెలంగాణ చేనేత ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా గౌరవ సలహాదారులుగా గోనె మార్కండేయులు నియామకమయ్యారు.ఈ మేరకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వీర మోహన్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ బుధవారం ఉత్తర్వు లు జారీ చేశారు.ఈ సందర్భంగా మార్కం డేయులు మాట్లాడుతూ జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తానన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్ప చెప్పిన ఐక్యవేదిక రాష్ట్ర,జిల్లా నాయకులకు మార్కం డేయులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.





# దేశ వైభవాన్ని ప్రపంచానికి చాటిన స్ఫూర్తి ప్రదాత వాజపేయి

### బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

భారతదేశ వైభవాన్ని,నైతిక విలువలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన స్ఫూర్తి ప్రదాత అటల్ బిహారీ వాజపేయి అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం వాజపేయి శత జయంతి పురస్కరించుకొని సుపరిపాలన దినోత్స వాన్ని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వాజపేయికి నివాళులు అర్పించారు. అనంతరం 6వ వార్డు హనుమాన్ నగర్ లో స్వచ్ఛభారత్ నిర్వహించి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వాజపేయి దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు.ప్రోక్రాన్ అణుపరీక్షలు,స్వర్ణ చతుర్భుజి,గ్రామీణ సడక్ యోజన వారి చలువేనని కొనియాడారు.అంతేకాక పార్లమెంటులో బల నిరూపణ విషయంలో ఇతర పార్టీలోని వారు ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న నీతి నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహానీయుడు వాజపేయి అని కీర్తించారు.అంబేద్కర్ స్ఫూర్తితో వాజపేయి నడిచారని వాజపేయి అడుగు జాడల్లో ఆయన ఆశలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని మోహన్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్, విభీషణ్ రెడ్డి,బైరి శంకర్,కోడూరి నరేష్,గుండ్ల జనార్ధన్, బాసంగారి వెంకట్,గోనె మార్కండేయులు,అంబటిపల్లి శ్రీనివాస్, సతీష్, వేణుగోపాల్,భోగి శ్రీనివాస్, సురేష్, వీరారెడ్డి, ఎల్లయ్య,సునీల్,సంతోష్,డాబా నరేష్, కృష్ణ, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, వెంకట్, సాయి బాబా, తాటికొండ శ్రీనివాస్,యాదగిరి,కార్తీక్,పద్మ,వినోద తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడి వాహనం బోల్తా ఒకరు మృతి

**ప్రజా తీర్పు బ్యూరో చీఫ్ సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు తన వాహనం మంగళవారం రాత్రి బోల్తా కొట్టగా తలకు తీవ్ర గాయాలు మృతి చెందినట్లు పోలీసుల తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ షాహిద్ (26) అనే వికలాంగుడు తన వ్యక్తిగత పనులకై హ్యాండీక్యాప్డ్ వెహికల్తో ఎల్లారెడ్డిపేటకు వచ్చి తిరిగి ప్రయాణంలో నారాయణపూర్ రైస్ మిల్ వద్ద ఎనిమిది గంటలకు వాహనం బోల్తా కొట్టి రోడ్డుపై పడి ఉన్నాడు. ఆర్టీసీ బస్సులో వెళ్తున్న తోటి గ్రామస్తులు అతడిని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మృతుని అక్క ఆసియా షాహిద్ వద్దకు వెళ్లి చూడగా తలకు తీవ్ర గాయాలు అపస్మానిక స్థితిలో ఉన్నాడు. వెంటనే మొదట ఎల్లారెడ్డిపేట నుండి ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా ఇక్కడి వైద్యుల సలహాల సూచనల మేరకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో గురువారం వేకువ జామున నాలుగు గంటలకు మృతి చెందినట్లు మృతిని అక్క ఆసియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





## ముల్కనూర్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**భీమదేవరపల్లి,డిసెంబర్ 25( ప్రజా తీర్పు విలేకరి)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం నాడు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరీ సోదరీమణులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసిన శుభాకాంక్షలు అందజేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చిటుకూరి అనిల్, అరవింద్ గౌడ్,కుర్ర సంపత్,తరుణ్ కుమార్,జగన్,అంజి,జైపాల్, భాను ప్రసాద్ పాల్గొన్నారు

## “ఉత్తమ వైద్యుడికి సన్మానం”

ఉత్తమ వైద్యుడిగా ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు అందుకున్నారు ప్రముఖ డాక్టర్ ప్రదీప్ కుమార్ కరీంనగర్ చెందిన పలు డివిజన్ల కార్పొరేటర్లు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రముఖ వైద్యశాలలో అందించే ఆపరేషన్లను అతి తక్కువ చార్జ్ చేస్తూ అత్యున్నతమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ప్రముఖ లాప్రోస్కోప్ సర్జన్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ ను ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ట్ దేవవర్మ చేతుల మీదుగా అందుకోవడం గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో 54 డివిజన్ కార్పొరేటర్ అతీఫ్ (అతిన) 47 డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ షర్ఫుద్దీన్ ఉదిన్ 32 డివిజన్ సయ్యద్ బర్కత్ అలీ మరియు చిట్టమల్ల ప్రశాంత్ కుమార్ గారు శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు నాయకులు %హీూ% ఖలీద్ , సయ్యద్ సమీర్ ఉద్దీన్ ఉమేజార్ తదితరులు పాల్గొన్నారు.



# బజరంగ్ దళ్ త్రిశూల్ దీక్షలో పాల్గొన్న శ్రీరాములు అందెల

### ధర్మ పరిరక్షణ నే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం - శ్రీరాములు అందెల

### బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయం - శ్రీరాములు అందెల

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి త్రిశూల్ దీక్షలో బిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్‌లి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి నూతనంగా బజరంగ్ దళ్ చేరి త్రిశూల్ దీక్ష తీసుకున్న యువకులకు అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ గత 60 సంవత్సరాలుగా హిందూ సమాజాన్ని ఏకీకృతం చేస్తూ, లోక కళ్యాణం కోసం, సమాజ సేవ చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. విశ్వహిందూ పరిషత్ అయోధ్య రామ మందిరం కొరకు చేసిన పోరాటాలు మరువలేనివని గుర్తు చేశారు. అలాగే బజరంగ్ దళ్ చేపట్టిన త్రిశూల్ దీక్షతో యువతలో చైతన్యం వస్తుందని అన్నారు. గోహత్యలు, దేవాలయ విధ్వంసం, హిందూ మహిళలపై లవ్ జిహాద్ లను అరికట్టేందుకు బజరంగ్ దళ్ చేస్తున్న కృషి అద్వితీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పెద్దలు, వివిధ క్షేత్రాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండలంలోని పలు గ్రామాల్లోని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపూర్ లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండల కేంద్రంలో రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. మానవాళికి ఆదర్శప్రాయుడిగా ఉద్దేశాలను విడనాడి ప్రజలు వివేకంతో జీవించాలని ఏసుక్రీస్తు బోధనలు సారాంశములు ప్రజలు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాకాల మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, ఖర్చు రాజయ్య, కనగండ్ల తిరుపతి, ముక్కిస తిరుపతిరెడ్డి ముక్కి స రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీలో యువకుడు మృతి

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండలంలోని తిమ్మాయపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేరి జిల్లా మియాన్పూర్ గ్రామానికి చెందిన రాజు అల్దార్( 21) అనే యువకుడు మంగళవారం ఫ్యాక్టరీలో చిమ్నీ నిర్మాణం చేస్తుండగా రైలింగ్ విరగడంతో అతను ధరించిన బెల్టు ప్రమాదవశాత్తు తెగి పా డిపోవడంతో దాదాపు 25 మీటర్ల ఎత్తు నుండి కిందికి పడ్డారని అతనికి తలకు బలమైన గాయారావడంతో వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుగా మార్గమధ్యంలోనే మరణించినట్లు ఏఎస్ఐ శంకర్రావు తెలిపారు. మృతుడి బావ బిట్టు బిస్వాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## అప్పుల బాధతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**



మండల కేంద్రహానికి చెందిన రావుల జనార్దన్ ముదిరాజ్ (30 )అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్టు ఏఎస్ఐ శంకర్రావు తెలిపారు. మృతుడు గతంలో కొత్త ఇల్లు కట్టుకున్నాడని దాంతో అప్పులు అధికంగా పెరగడంతో అప్పులుఎలా తీర్చాలో మనోవేదనకు గురై మంగళవారం ఇంటి వెనుక ఉన్న షెడ్ లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు మండలం పాటి గ్రామ చౌరస్తాలో గల మరనాత చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవ చింతన అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, ధనరాజ్ గౌడ్, చర్చి నిర్వాహకులు భాస్కర్ రావు, పాల్గొన్నారు.

## మున్సిపల్ క్రిస్మస్ పండుగల్లో పాల్గొన్న వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ వేడుకలను పలు చర్చిలలో శ్రద్ధతో నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ "అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.మున్సిపాలిటీ లోని వైఎస్ఆర్ కాలనీ,అంతిరెడ్డి టవర్స్,చర్చ్ బస్తీ,పోచమ్మ బస్తి లోని పలు చర్చిలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.పరలోక ప్రభువైన యేసునాథుడి చల్లని దీవెనలు సమస్త జనులపైన ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పాస్టర్లతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ప్రార్థనా మందిరాల సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.





### ఏసుక్రీస్తు బోధనలు

# మానవాళికి మార్గదర్శకం

### రెవ. క్యాతం యోనా

**ఎండపల్లి, డిసెంబర్ 25( ప్రజాతీర్పు ప్రతినిధి )**

ఏసు క్రీస్తు జన్మదినం పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పర్వదినాన్ని ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామ బీలివర్స్ చర్చిలో ఫాదర్ రేవా.క్యాతం యోనా-ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలు యేసయ్య విశ్వాసులు, సంఘస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భారీ కేక్ ను కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ రేవా.క్యాతం యోనా ప్రసంగిస్తూ... క్రీస్తును ఆరాధించుటనే క్రిస్మస్ ప్రత్యేకత అని, ఏసు క్రీస్తు బోదనలు ఇప్పటికి, ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. పవిత్ర బైబిల్ గ్రంథంలోని వాక్యాలను ప్రస్తావిస్తూ, దారి తప్పిన మానవులను సన్మార్గంలో నడిపించేందుకు మానవ రూపంలో దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం భూమిపై జన్మించాడని, క్రీస్తు జన్మించిన రోజునే క్రిస్మస్ పండగ పర్వదినంగా విశ్వాసులతో పాటు, సకల జనులందరు జరుపుకుంటారని, సమస్త మానవాళికి ఏసు క్రీస్తు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసు క్రీస్తు మార్గనిర్దేశనం చేశారని బోధించారు . ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు కొప్పుల రాజేశం, శాతర్ల రవి, పల్లపు వెంకటస్వామి, జంగిలి రమేష్, బండారి రవీందర్, చుంచు రాజేశం, దావుల బిన్నీ, ఓరుగంటి నెల్సన్, సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌కు ఘన స్వాగతం పలికిన నీలం మధు..

### ముఖ్యమంత్రి తో పాటు హాజరైన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజ నరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

**పఠాన్ చేరు ప్రజా తీర్పు ప్రతినిధి**

మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడుపాయల దుర్గా భవాని ఆలయంతో పాటు క్రిస్టమస్ సందర్భంగా మెదక్ చర్చి లో జరిగిన శతాబ్ది వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టేడ్ క్యాండీడేట్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా ఏడుపాయల చేరుకున్న సీఎం రేవంత్ తో పాటు పీసీసీ,మంత్రులకు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందించి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి తో పాటు పీసీసీ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజనరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే రోహిత్, సంజీవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జిలు రాజీ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పూజల హరికృష్ణ గార్లతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారితో కలిసి మెదక్ చర్చికి బయలుదేరి వెల్లి చర్చి వంద సంవత్సరాల వేడుకతో పాటు క్రిస్టమస్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు..





## అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

### ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారిలో సర్వేనెంబర్ 286 అసైన్డ్ భూమిలో అక్రమంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ బ్యాటరీ రీసైకిలింగ్ కెమికల్ ఫ్యాక్టరీని పనులు కొనసాగుతున్నాయి విషయం తెలుసుకున్న గ్రామస్తులు బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమ వద్దకు వెళ్లి సందర్శించి ప్రభుత్వ శాఖల అనుమతుల కు విరుద్ధంగా సంబంధిత ప్రభుత్వ శాఖ నుండి పరిశ్రమను తొలగించుటకు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ పరిశ్రమను కొనసాగిస్తున్నందున పరిశ్రమను నిలిపివేయడానికి రాళ్లకత్వ గ్రామ ప్రజలు పరిశ్రమ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకొని పరిశ్రమలను ఎత్తివేయుటకు జిన్నారం మండల మ్యాజిస్ట్రేట్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఈ కెమికల్ బ్యాటరీ రీసైక్లింగ్ పరిశ్రమ వల్ల చెరువుల లో నీళ్లు కలుషితమై పంట పొలాలకు పశువులకు నీళ్లు తాగే పరిస్థితి ఉండదని ప్రభుత్వం తరపున నిలిపివేయాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అలాగే పనులు కొనసాగుతున్నాయని వివరించడం జరిగింది తక్షణమే పనులు నిలిపివేసి చెరువుకుంటలని ప్రజలను కాపాడాలని జిన్నారం మండల తహసిల్దార్ కి విన్నవించుకోవడం జరిగింది కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామస్తులు పాల్గొన్నారు

## మలయాళి రచయిత వాసుదేవన్ నాయర్ కన్నుమూత

కోజికోడ్ : ప్రముఖ మలయాళ రచయిత ఎంటి వాసుదేవన్ నాయర్ బుధవారం తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 91 ఏళ్లు. భారత దేశపు అత్యుత్తమ రచయితల్లో ఒకరిగా గుర్తింపు పొందిన వాసుదేవన్ నాయర్ సినిమా స్క్రీన్ ప్లే రైటింగ్ కళలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పొన్నాని సమీపంలోని కూడళ్లూరు అనే గ్రామంలో జన్మించిన వాసుదేవన్ చిన్నతనం నుంచే రచనలు సాగించారు. 29 ఏళ్లకే మళయాళ సాహిత్యంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తరువాత తన అసాధారణమైన స్క్రిప్ట్ రైటింగ్‌తో సినిమాలకు కొత్త కొన్ని వన్నెలు తీసుకొచ్చారు. 1965లో మురప్పెన్ను అనే సినిమాకు మొదటిసారిగా స్క్రిప్ట్ రాశారు. కొన్ని చిత్రాలకు వాసుదేవన్ స్వయంగా దర్శకత్వం కూడా వహించారు. దర్శకుడిగా తొలి సినిమానే (1974, నిర్మాల్యం) జాతీయ ఉత్తమ చిత్రంగా అవార్డు గెలుచుకుంది. అయినా సరే వాసుదేవన్ సినిమాలకు దర్శకత్వం వహించడంపై పెద్దగా ఆసక్తి కనబర్చలేదు. ఒరు వడక్కన్ వీరగాథ, అమృతం గమ్య, పంచాగ్ని, వంటి సినిమాలు వాసుదేవన్ స్క్రిప్ట్‌తో క్లాసిక్స్‌గా మారాయంటే అతిశయోక్తి కాదు.

# దిశ చూపిన 'దశ' తీర్పులు

## 2024లో సుప్రీంకోర్టు ఆదేశాలతో కీలక పరిణామాలు

## దేశమంతా పాత నేర చట్టాల స్థానంలో కొత్తవి అమలు

## చేతిలో రాజ్యాంగంతో న్యాయ దేవతకు కొత్త రూపం




న్యూఢిల్లీ : దేశంలో ఈ ఏడాది(2024) ఎన్నో చారిత్రక తీర్పులకు సర్వోన్నత న్యాయస్థానం వేదికగా నిలిచింది. చట్ట, సామాజిక, రాజకీయ, వివక్ష, గుర్తింపు, జాతి ప్రయోజనాలకు సంబంధించిన ఎన్నో కీలక తీర్పులను సుప్రీం కోర్టు వెలువరించింది. అలాగే ఈ ఏడాది న్యాయవ్యవస్థలో కొన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. చిరకాలంగా దేశంలో అమలవుతున్న పాత చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం(బీఎస్‌బీ)ని ప్రవేశపెట్టింది. అలాగే కళ్లకు గంతలతో ఉండే న్యాయదేవత విగ్రహం స్థానంలో కళ్లకు గంతలు లేకుండా, చేత రాజ్యాంగాన్ని ధరించిన కొత్త న్యాయదేవత విగ్రహాన్ని సుప్రీం కోర్టు ప్రాంగణంలో ఆవిష్కరించారు. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది దేశం దశ మార్చి సరికొత్త దిశ చూపిన 10 ప్రధానమైన తీర్పులను ఒకసారి అవలోకనం చేసుకుందాం.

1 . బిల్కిస్ బానో కేసు: బిల్కిస్ బానో అనే మహిళను గ్యాంగ్ రేప్ చేయడమే కాక, ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితులు 11 మందికి క్షమాభిక్ష పెడుతూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీం కోర్టు ఈ ఏడాది జనవరి 8న కొట్టివేసింది.

2 . ఎన్నికల బాండ్లు: ఎన్నికల బాండ్ల అమ్మకం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం కోర్టు ఫిబ్రవరి 15న తీర్పు చెప్పింది. రాజకీయ పార్టీలకు ఎన్నికల వేళ విరాళాలు సమకూర్చేందుకు ప్రవేశపెట్టిన విధానం ఎంతమాత్రం సమర్థనీయం కాదని తీర్పు చెప్పింది.

3 . లంచగొండి నేతలు చట్టానికి అతీతులు కాదు: 'చట్టసభల్లో ఒక వ్యక్తికో పార్టీకో అనుకూలంగా ఓటు వేయడానికో, లేదా ఏదైనా అంశం గురించి మాట్లాడటానికో లంచం, బహుమతులు తీసుకునే ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రాసిక్యూషన్ నుంచి తప్పించుకోలేరు.' అని సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మార్చి 4న తీర్పు చెప్పింది. 1993లో ప్రధాని పీవీ నరసింహారావుపై అవిశ్వాసం పెట్టిన క్రమంలో ఐదుగురు పార్టీ నేతలు లంచాలు తీసుకోవడంపై నమోదైన జేఎంఎం లంచం కేసులో చట్టసభ సభ్యులకు అనుకూలంగా ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును కొట్టివేస్తున్నట్టు ధర్మాసం పేర్కొంది.

4 . ఎస్సీ, ఎస్టీల కోటా ఉప వర్గీకరణ: ఎస్సీ, ఎస్టీ కులాలను ఉప వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీం కోర్టు ఆగస్టు 1న చారిత్రక తీర్పు చెప్పింది. ఇలా వర్గీకరణ చేసి ఆయా వర్గాలకు ఉద్యోగాలు, విద్యాసంస్థల ప్రవేశాల్లో అదనపు ప్రయోజనాలు చేకూర్చవచ్చునని తెలిపింది.

5 . చైల్డ్ పోర్నోగ్రఫీ నేరం: పిల్లలకు సంబంధించిన అశ్లీల మెటీరియల్ కలిగి ఉండటం పోక్సో చట్టం కింద నేరమేనని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 23న తీర్పు చెప్పింది.

6 . పౌరసత్వ చట్టం సెక్షన్ 6ఏ: అస్సాంలోని అక్రమ వలసదారులకు భారత పౌరసత్వం కల్పించే పౌరసత్వ చట్టం సెక్షన్ 6ఏకు రాజ్యాంగ చెల్లుబాటు ఉంటుందని సుప్రీం కోర్టు అక్టోబర్ 17న తీర్పు చెప్పింది.

7 . యూపీ మదర్సా విద్యా చట్టం: ఉత్తరప్రదేశ్ మదర్సా బోర్డు విద్యా చట్టం-2004 రాజ్యాంగబద్ధమేనని నవంబర్ 5న సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. యూపీ మదర్సా చట్టం రాజ్యాంగ విరుద్ధమని, మదర్సాల్లో చదువుతున్న విద్యార్థులను అధికారిక పాఠశాల విద్యావ్యవస్థలో చేర్చాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తిరస్కరించింది.

8 . అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా: కేంద్ర చట్ట ప్రకారం ఏర్పడిన అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా ఉందని సుప్రీం కోర్టు నవంబర్ 8న తీర్పు చెప్పింది. ఆర్టికల్ 30 కింద రాజ్యాంగపరంగా ఏఎంయూకు ఈ హోదా లభిస్తుందని తీర్పు వెలువరించింది.

9 . బుల్డోజర్ న్యాయం తప్పు: బుల్డోజర్ న్యాయం పేరిట రాష్ట్రాలు ఇష్టానుసారం కూల్చివేతలు చేపట్టడాన్ని సుప్రీం కోర్టు నవంబర్ 13న తప్పుబట్టింది. బుల్డోజర్ న్యాయంలో కార్యనిర్వాహక వ్యవస్థ న్యాయమూర్తి పాత్రను పోషిస్తూ ఒక వ్యక్తిని దోషి అని నిర్ధారించి శిక్షను వేయడమే కాక దానిని అమలు చేస్తున్నదని.. ఇది తప్పని వ్యాఖ్యానించింది.

10 . కుల ప్రాతిపదికన జైళ్లలో వివక్ష: కుల ప్రాతిపదికన జైళ్లలో జరుగుతున్న వివక్షపై అక్టోబర్ 13న దేశ అత్యున్నత న్యాయస్థానం చారిత్రక తీర్పు చెప్పింది. శారీరక శ్రమ విభజన, బ్యారక్‌ల విభజన తదితర అంశాలతో కుల ఆధారిత వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.

# యుద్ధాలు వద్దు- శాంతే ముద్దు

## పోప్ ఫ్రాన్సిస్ క్రిస్మస్ సందేశం

వాటికన్ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ బుధవారం ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చారు. వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బాసిలికా బాల్కనీ నుంచి వేలాది మంది ప్రజలకు ఆయన సంప్రదాయ సందేశాన్ని అందిస్తూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావించారు. మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధానికి స్వస్తి చెప్పేందుకు రెండు దేశాలు చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. 'యుద్ధం కారణంగా అతలాకుతలమవుతును ఉక్రెయిన్‌లో ఆయుధ శబ్దాలు ఆగిపోవాలి. న్యాయసమ్మతమైన, చిరకాల శాంతి కోసం రెండు దేశాలు సంప్రదింపులు జరపాలి' అని ఆకాంక్షించారు.క్రిస్టమస్ రోజున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపిన నేపథ్యంలో పోప్ ఇచ్చిన సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉక్రెయిన్ ఇంధన గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని రష్యా జరిపిన దాడిలో అనేక మంది గాయపడ్డారు. లెబనాన్, మాలీ, మొజాంబిక్, హైతీ, వెనిజులియా, నికరాగ్వువా సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక, సైనిక ఘర్షణలకు స్వస్తి చెప్పాలని 88 సంవత్సరాల పోప్ ఫ్రాన్సిస్ ఉద్బోధించారు. యుద్ధాల గురించి, పాఠశాలలు, ఆస్పత్రులపై జరుగుతును బాంబు దాడులను గురించి ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా క్రైస్తవులను కోరారు.గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తును సైనిక దాడులను పోప్ ఇటీవల తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ చర్యను క్రూరత్వంగా ఆయన గత వారం అభివర్ణించారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న మిగిలిన ఇజ్రాయిలీలను విడుదల చేయడం కోసం ఇజ్రాయిల్-హమాస్‌లు కాల్పుల విరమణ పాటించాలని కోరారు. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని అంటూ చర్చలు, శాంతి స్థాపనకు మార్గం సుగమం చేయాలని పోప్ సూచించారు.





# సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఒప్పందం

## ఆమోదించిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ

ఐక్యరాజ్య సమితి : సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే యత్నాల్లో భాగంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ మంగళవారం ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య గత 20ఏళ్ళలో కుదిరిన మొదటి అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఒప్పందమిది. చట్టబద్ధంగా కట్టుబడి వుండే ఈ ఒప్పందం సమాచారం, కమ్యూనికేషన్ సాంకేతికతలను దుర్వినియోగం చేయడం వల్ల తలెత్తే గణనీయమైన ముప్పులను గుర్తించింది. సమాచార సాంకేతికతను దుర్వినియోగం చేయడంతో అనూహ్యమైన రీతిలో, విస్తృత పరిధిలో, చాలా వేగంగా నేర కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని ఒప్పందం పేర్కొంది. ఇటువంటి నేరాలు ప్రభుత్వాలపై, సంస్థలపై, వ్యక్తులపై కలగచేసే ప్రతికూల ప్రభావాలను ప్రముఖంగా పేర్కొంది. తీవ్రవాదం, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు వంటి వాటి నుండి రక్షించడంపై ప్రధానంగా దృష్టి పెట్టింది. సైబర్ నేరాల బాధితులు పెరిగిపోతున్నారని ఈ ఒప్పంద పత్రం ఆందోళన వ్యక్తం చేసింది. సభ్య దేశాల మధ్య అవసరమైన సాంకేతిక సహకారం అందించుకోవాల్సిన, సహకరించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. వచ్చే ఏడాది నోరులో జరిగే కార్యక్రమంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. 90రోజుల్లోగా అమల్లోకి వస్తుందని యుఎన్ పత్రికా ప్రకటన పేర్కొంది. సురక్షితమైన సైబర్ స్పేస్‌ను ఈ ఒప్పందం పెంపొందిస్తుందని, అన్ని దేశాలు ఇందులో చేరాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ పిలుపిచ్చారు.

# ప్రయివేటు రైలు ఆలస్యానికి పరిహారం బంద్

న్యూఢిల్లీ : ప్రయివేటు రైళ్లు ఆలస్యమైనందుకు ప్రయాణికులకు పరిహారం అందించే పథకాన్ని భారత రైల్వే నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దీనిని ఆపేసింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద వార్తా సంస్థ పీటీఐ దాఖలు చేసిన దరఖాస్తుకు స్పందనగా భారత రైల్వేకు చెందిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) నుంచి ఈ సమాచారం అందింది. ఐఆర్‌సీటీసీ ప్రకారం.. ఈ పథకం కింద 2019 అక్టోబర్ 4 నుంచి 2024 వరకు ప్రయాణికులకు రూ.26 లక్షల పరిహారం అందింది. 2023-24లోనే ప్రయాణికులకు రూ.15.65 లక్షల పరిహారం అందించింది. ప్రయివేటు రైళ్ల ఆలస్యం విషయంలో పరిహారాన్ని అందించే పథకం 2024, ఫిబ్రవరి 15 నుంచి నిలిపివేయబడిందని ఐఆర్‌సీటీసీ వివరించింది. అయితే, ఇది నిలిపివేయటానికి గల కారణాన్ని వెల్లడించటానికి నిరాకరించింది. ఇది గోప్యమని పేర్కొనటం గమనార్హం. ఐఆర్‌సీటీసీ రెండు తేజస్ రైళ్లను నడుపుతున్నది. ఒకటి.. న్యూఢిల్లీ నుంచి లక్నో వరకు, ఇంకొకటి.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి నడుస్తున్నాయి.



# స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు

**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

బొల్లారం మున్సిపల్ పరిధిలో మాజీ ప్రధానమంత్రి,భారత రత్న అవార్డు పొందిన మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఈ మహానాయకుడి పుట్టినరోజును డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని గుర్తుచేశారు.ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని అన్నారు. ఆ మహానాయకుడి జయంతి సందర్భంగా మొక్కను నాటడం జరుగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నర్సిరెడ్డి, వీరారెడ్డి మైలారం, శివ రెడ్డి, వీరారెడ్డి మల్లబాద్, నర్సమ్మ, నవీత మల్లబాద్ , నవీత కానగడ్డ తదితరులు ఉన్నారు.





# కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విడదీస్తున్నారు

## ప్రపంచంలోనే అతి ఎక్కువమంది జరుపుకునే పండుగ క్రిస్మస్

## సిద్దిపేట సీఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

కొంతమంది వ్యక్తులు కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విడదీస్తున్నారని, విజ్ఞులైన మనందరం ఒక్కటిగానే ఉండి, ఈ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి ఎక్కువమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, తోటి వారిని ప్రేమించి వారికి సహాయం చేయడంతోనే జన్మ ధన్యమవుతుందని ఏసు భోదించాడన్నారు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు క్రిస్మస్ తోఫాను అందించామని, ఈ ప్రభుత్వం దాన్ని కొనసాగించలేదన్నారు. కులమేదైనా, మతమేదైనా దేశమేదైనా అందరూ సమానమే అన్నారు.

# మానసిక వేదనకు గురై వ్యక్తి ఆత్మహత్య

## గత ఆరు రోజులుగా చికిత్స పొంది బుధవారం మృతి

**ఎండపల్లి, డిసెంబర్ 25( ప్రజాతీర్పు ప్రతినిధి )**



జైలు శిక్ష పడుతుందనే భయంతో పాటు, అప్పుల బాధ భరించలేక మానసికంగా కృంగిపోయి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్ ఐ ఆర్. ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లి గ్రామానికీ చెందిన గన్నేరు వరం చంద్రయ్య (35)అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన సిరిమల్ల లీలావతి 2015లో ఓ కేసు పెట్టింది .ప్రస్తుతం ఆ కేసు ట్రయల్ కు రాగా తనకు జైలు శిక్ష పడుతుందని భయం చంద్రయ్యకు పట్టుకుంది. తనకున్న హార్వెస్టర్ కూడా సరిగా నడవక పోవడంతో, ఆర్థికంగా 2 లక్షలు నష్టపోయాడు. దీనికి తోడు మరో 3లక్షలు అప్పులు అయ్యాయి. కేసులో జైలు శిక్ష పడుతుందనే తీవ్రమైన మానసిక వేదనతో పాటు, అప్పులు ఎలా తీర్చాలని మధనపడుతూ,ఈ క్రమంలో నే జీవితం పై విరక్తి చెంది ఈనెల 19న ఏదో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, హుటాహుటిన అతని బంధువులు ఆసుపత్రికి తరలించగా, ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆరు రోజులు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని,మృతుడి భార్య గన్నేరువరం లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

# బాక్సింగ్ పంచ్ ఎవరిదో?..

## నేటి నుంచే భారత్, ఆసీస్ నాలుగో టెస్టు

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలక టెస్టుకు నేడు తెరలేవనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇరు జట్లూ తలా ఓ మ్యాచ్ నెగ్గగా ఓ టెస్టు డ్రా గా ముగిడయంతో గురువారం నుంచి మొదలుకాబోయే 'బాక్సింగ్ డే' టెస్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రఖ్యాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరగాల్సి ఉన్న ఈ మ్యాచ్‌లో గెలుపుపై ఇరు జట్లూ ధీమాతో ఉన్నాయి. ఎంసీజీలో గెలిచి సిరీస్‌ను దక్కించుకునేందుకు కంగారూలు ప్రణాళికలు రచిస్తుండగా దశాబ్ద కాలంగా ఇక్కడ ఆడిన మూడు టెస్టులలోనూ ఓటమన్నదే లేని టీమ్‌ఇండియా.. అదే ఫీట్‌ను రిపీట్ చేయాలని భావిస్తోంది. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును దక్కించుకోవాలని చూస్తున్న భారత్‌కు మెల్‌బోర్న్‌లో గెలవడం అత్యంత కీలకం.

**ఉదయం 5 గం. నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో లైవ్**
**జోరుమీదున్న కంగారూలు**

**దశాబ్దకాలంగా మెల్‌బోర్న్‌లో ఓటమెరుగని టీమ్‌ఇండియా**

**రోహిత్ సేనను వేధిస్తున్న బ్యాటింగ్ కష్టాలు**
**డబ్ల్యూటీసీ ఫైనల్‌కు కీలకం!**





ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య గురువారం నుంచి ప్రఖ్యాత మెల్‌బోర్న్ స్టేడియం వేదికగా నాలుగో టెస్టు మొదలుకానుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన ఈ సిరీస్‌లో ఇరు జట్లూ తలా ఓ టెస్టు నెగ్గి (మూడో టెస్టు డ్రా) సిరీస్‌లో 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో గెలిచిన జట్టు సిరీస్‌ను దక్కించుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఆతిథ్య ఆస్ట్రేలియా కంటే ఈ మ్యాచ్‌లో గెలవడం రోహిత్ సేనకు అత్యంత ఆవశ్యకం. ఎంసీజీలో గెలిస్తే సిరీస్‌ను నిలబెట్టుకోవడంతో పాటు వచ్చే ఏడాది లార్డ్స్ వేదికగా జరగాల్సి ఉన్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌లో బెర్తును ఖాయం చేసుకునే అవకాశాలూ భారత్‌కు మరింత మెరుగవుతాయి. కాగా ఎంసీజీ పిచ్ బంతితో పాటు బ్యాట్‌కూ అనుకూలించే అవకాశం ఉండటంతో ఇరు జట్ల మధ్య హోరాహోరి పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఈ సిరీస్‌లో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్, రాహుల్, కోహ్లీ ప్రదర్శనలను మినహాయిస్తే భారత బ్యాటర్లు వరుసగా విఫలమవుతున్నారు. అడిలైడ్‌లో దారుణ ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని ప్రత్యే కంగా చెప్పాల్సిన పన్లేదు. గబ్బాలో రాహుల్, జడేజా ఫర్వాలేదనిపించగా మిగిలినవారు కాడి వది లేశారు. రాహుల్ ఓపెనర్‌గా రాణిస్తుండటంతో అతడి స్థానాన్ని వెనక్కి జరిపే సాహసం చేయలేక కెప్టెన్ రోహిత్ శర్మ మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నా రెండు టెస్టులలోనూ (3,6,10) అతడు కనీసం రెండంకెల స్కోరు చేయడానికే తంటాలు పడ్డాడు. మెల్‌బోర్న్‌లో హిట్‌మ్యాన్ ఓపెనర్‌గా వస్తాడని ఊహాగానాలు వినిపిస్తు న్నాయి. ఇదే జరిగితే రాహుల్ మూడో స్థానంలో, గిల్ మిడిలార్డర్‌లో ఆడే చాన్స్ ఉంది. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మినహా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం విఫల ప్రదర్శన భారత్‌ను వేధిస్తోంది. ఆఫ్‌సైడ్ ఆవల బంతులను వెంటాడి బలవుతున్న కోహ్లీ బలహీనత బ్రిస్బేన్ (7,11)లోనూ కొనసాగింది. మెల్‌బోర్న్‌లో మంచి రికార్డు కలిగిన విరాట్.. తనకు ఎంతో ఇష్టమైన ఎంసీజీలో అయినా బ్యాట్ ఝుళిపించాలని అభిమానులు ఆశిస్తున్నారు. గిల్, పంత్ మెల్‌బోర్న్‌లో సత్తా చాటాలని భారత్ భావిస్తోంది.

### కూర్పుపై తర్జన భర్జన

నాలుగో టెస్టులో తుది కూర్పుపైనా భారత్ తర్జనభర్జన పడుతోంది. సిరీస్‌లో ఆసీస్‌కు కళ్లెం వేస్తున్న పేసు గుర్రం బుమ్రాకు అండగా నిలిచే బౌలర్ లేకపోవడం టీమ్‌ఇండియాను దెబ్బతీస్తోంది. సిరాజ్ వికెట్ల వేటలో వెనుకబడుతున్నాడు. మూడో టెస్టు ఆడిన ఆకాశ్ దీప్ కూడా ఆకట్టుకునే ప్రదర్శన చేయలేదు. అయితే ఎంసీజీ పిచ్ నాలుగో రోజు నుంచి స్పిన్నర్లకు అనుకూలించే అవకాశాలుండటంతో ఈ మ్యాచ్‌లో ఇద్దరు స్పెషలిస్టు స్పిన్నర్లతో భారత్ బరిలోకి దిగొచ్చని సమాచారం. జడ్డూకు తోడుగా వాషింగ్టన్‌ను ఆడించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్రణాళికలు రచిస్తోంది. అదే జరిగితే తుది జట్టు నుంచి నితీశ్ రెడ్డిని తప్పించే అవకాశముంది. కానీ గత మూడు టెస్టులలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న నితీశ్‌పై వేటు వేస్తారా? అన్నది ఆసక్తికరం. భారత్ మాదిరిగానే ఆసీస్‌నూ బ్యాటింగ్ కష్టాలు వేధిస్తున్నా రెండు జట్లకు తేడా ట్రావిస్ హెడ్ ప్రదర్శనలే. టీమ్‌ఇండియా అంటేనే ఎక్కడలేని ఉత్సాహంతో చెలరేగే హెడ్ మెల్‌బోర్న్‌లోనూ అదే సీన్ రిపీట్ చేస్తే మ్యాచ్‌పై ఆశలు వదిలేసుకోవాల్సిందే. ఈ సిరీస్‌లో ఇప్పటికే అతడు 89, 140, 152తో భీకర ఫామ్‌లో ఉన్నాడు. స్టీవ్ స్మిత్ కూడా గబ్బా టెస్టులో సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు. ఖవాజా, లబూషేన్, మార్ష్ ఆశించిన స్థాయిలో రాణిస్తే భారత్‌కు తిప్పలు తప్పవు. హెడ్‌తో పాటు వీరిని అడ్డుకోవడానికి భారత్ ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగాలి. ఈ మ్యాచ్‌లో ఆసీస్.. ఓపెనర్ మెక్‌స్వీనే స్థానంలో సామ్ కొన్‌స్టాస్‌ను ఆడిస్తోంది. పేస్ త్రయం స్టార్క్, కమిన్స్, బొలాండ్‌కు తోడుగా ఈ మ్యాచ్‌లో స్పిన్నర్ నాథన్ లియాన్ భారత బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేసేందుకు సిద్ధమవుతున్నాడు.



## బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా రోహిత్ శర్మ..!

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ.. మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో.. రెండు, మూడవ టెస్టుల్లో అతను లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసిన విషయం తెలిసిందే. మెల్‌బోర్న్ టెస్టులో కేఎల్ రాహుల్ మూడవ నెంబర్‌లో బ్యాటింగ్ చేసే ఛాన్సు ఉన్నట్లు ఓ మీడియా రిపోర్టు ద్వారా తెలిసింది. కానీ శుభమన్ గిల్‌కు చెందిన బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎటువంటి ప్రకటన ఇంకా రాలేదు. ఈ మ్యాచ్‌కు ఇద్దరు స్పిన్నర్లను దించాలని ఇండియా భావిస్తున్నది. రవీంద్ర జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా ఆడే అవకాశం ఉన్నది. ఒకవేళ సుందర్ ప్లేస్ కన్ఫర్మ్ అయితే, అప్పుడు నితీశ్ రెడ్డికి మొండి చెయ్యి చూపాల్సి వస్తుంది. మరో వైపు ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ అరుదైన రికార్డుకు దగ్గరలో ఉన్నారు. మరో అయిదు వికెట్లు తీస్తే, అతను అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడు వందల వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ల జాబితాలో చేరుతాడు. షేన్ వార్న్ 1001, గ్లెన్ మెక్‌గ్రాగ్ 949, బ్రెట్ లీ 718 వికెట్లు తీసుకున్నారు. 284 అంతర్జాతీయ మ్యాచుల్లో స్టార్క్ మొత్తం 695 వికెట్లు తీసుకున్నాడు.

## నేటి నుంచే పీకేఎల్ ప్లేఆఫ్స్



గత కొద్దిరోజులుగా క్రీడాభిమానులను అలరిస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) ముగింపు దశకు చేరుకుంది. లీగ్ దశలో రాణించి పాయింట్ల పట్టికలో టాప్-6లో నిలిచిన హర్యానా స్టీలర్స్, దబాంగ్ ఢిల్లీ (ఈ రెండు జట్లు నేరుగా సెమీస్ చేరాయి), యూపీ యోధాస్, పాట్నా పైరేట్స్, యూ ముంబా, జైపూర్ పింక్ పాంథర్స్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. గురువారం యూపీ.. తొలి ఎలిమినేటర్‌లో జైపూర్‌తో తలపడనుండగా రెండో ఎలిమినేటర్‌లో పాట్నా.. ముంబైని ఢీకొననుంది. ఎలిమినేటర్ విజేతలు శుక్రవారం (డిసెంబర్ 27) హర్యానా, ఢిల్లీతో తలపడతారు. ఈనెల 29న ఫైనల్ జరుగనుంది.




## ఆ సాకులు చెప్పే ఛాన్స్ లేదు.. గ్లామరస్‌గా మారుతున్న తెలుగు భామలు..

తెలుగమ్మాయిలు గ్లామరస్‌గా కనిపించేందుకు ఇష్టపడరు... అందుకే ముంబై భామలను హీరోయిన్స్గా తీసుకుంటున్నాం అంటుంటారు టాలీవుడ్ మేకర్స్. కానీ ఇక మీదట ఇలాంటి సాకులు చెప్పే ఛాన్స్ ఇవ్వమంటున్నారు ఈ జనరేషన్ తెలుగమ్మాయిలు. గ్లామర్ విషయంలో ముంబై భామలకు మేం తీసిపోమన్నా సిగ్నల్స్ ఇస్తున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న మెగా డాటర్ నిహారిక కొణిదెల కూడా ఆడియన్స్‌కు షాక్ ఇచ్చారు. త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న తమిళ మూవీలో గ్లామర్ రోల్‌లో అదరగొడుతున్నారు. మద్రాస్కారన్ పేరుతో రూపొందుతున్న సినిమాలో గ్లామర్ రోల్‌లో ఆడియన్స్‌కు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. మరోవైపు నిర్మాతగానూ తన మార్క్ చూపిస్తున్నారు కొణిదెలవారి అమ్మాయి నిహారిక. చాలా కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా... హీరోయిన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోతున్న తెలుగమ్మాయి ఈషా రెబ్బా. తెర మీద హోమ్లీ క్యారెక్టర్స్ మాత్రమే చేస్తున్న ఈషా... సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోషూట్స్‌తో రచ్చ చేస్తుంటారు. ఈ ఫోటోషూట్స్ చూసైనా తనకు గ్లామర్ హీరోయిన్స్ రోల్స్ ఇస్తారేమో అన్న ఆశతో ఉన్నారు ఈ బ్యూటీ.

## డిఫరెంట్ షేడ్స్‌లో లైలా

యువ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రం 'లైలా'. కథానుగుణంగా ఈ సినిమాలోని కొన్ని ఎపిసోడ్స్‌లో ఆయన లేడీ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. లైలా పాత్రలో ఇప్పటికే విడుదలైన విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌కు మంచి స్పందన లభించింది.





## ఒకప్పుడు నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్.. ఇప్పుడు టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ రొమాంటిక్ హీరోయిన్..

ప్రస్తుతం టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ డమ్ అందుకుంది. హిట్టు, ఫ్లాపులతో ఎలాంటి సంబంధం లేకుండా వరుస సినిమాలు చేస్తుంది. కానీ ఈ అమ్మడు బ్యాడ్మింటన్ ప్లేయర్ అని మీకు తెలుసా. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసుకుం దామా.సోషల్ మీడియాలో సినీతారలు చాలా యాక్టివ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఫోటో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. క్రేజీ హీరోయిన్ మీనాక్షి చౌదరి. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమై ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. కానీ హిట్ 2 సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. హిట్ 2 సూపర్ హిట్ కావడంతో మీనాక్షికి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ వెంటనే మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాతో అలరించిన మీనాక్షి.. లక్కీ భాస్కర్, మట్కా వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం వెంకటేశ్ జోడిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ సంక్రాంతికి విడుదల కానుంది. అలాగే తెలుగులో మరికొన్ని చిత్రాల్లో నటిస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది.



## యూఐ సినిమాతో యూత్ క్రష్‌గా మారిన రీష్మా..

కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర నటించిన యూఐ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో యూత్ క్రష్ గా మారింది రీష్మా నానయ్య. ఇప్పుడు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి గూగుల్ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి. రీష్మా నానయ్య.. యూఐ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. 17 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రీష్మా అనేక చిత్రాల్లో నటించింది. కానీ ఇప్పుడు ఉపేంద్ర నటించిన యూఐ సినిమాతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం రీష్మా పేరు సోషల్ మీడియా తెగ మారుమోగుతుంది. ఈ బ్యూటీని పుష్ప 2లో కిస్సిక్ ఫేమ్ శ్రీలీలతో పోలుస్తున్నారు నెటిజన్స్.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020